సాక్షి
అన్నమయ్య జిల్లా
ఆదివారం : 25 : మే : 2025



సర్పంచ్ భర్త కారుపై దాడి

గుర్రంకొండ మండలంలోని ఎల్లుట్ల గ్రామ సర్పంచ్ లలిత భర్త మురళీకృష్ణ కారుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. - 8లో



అప్పు చెల్లించమంటే.. కిడ్నాప్ చేశారు

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బంధువులకు అప్పు ఇచ్చి తిరిగి చెల్లించమన్నందుకు కిడ్నాప్ చేసిన సంఘటన మదనపల్లె మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. - 8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.90	రూ.118
రెండోరకం	రూ.60	రూ.80



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 1124 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	487	545
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 529.520 కిలోలు

న్యూస్‌రీల్

ఐటీఐ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన

రాజంపేట టౌన్ : ఐటీఐలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలలో ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలన (వెరిఫికేషన్) చేయించుకోవాలని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ జిల్లా కన్వీనర్ రామిరెడ్డి రఘురామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోకుంటే వారి పేరు మెరిట్ జాబితాలోకి తీసుకోబడదన్నారు. జిల్లాలో మూడు ప్రభుత్వ, 12 ప్రైవేట్ ఐటీఐలు ఉన్నాయని వివరించారు.

వెబ్‌సైట్‌లో జాబితా

రాయచోటి టౌన్ : రాయలసీమ పరిధిలోని అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూల్ పూర్వపు జిల్లాలోని 32 మంది ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్‌లో సమర్పించిన బదిలీల అప్లికేషన్‌లు ఆప్రూవల్ చేసి జాబితాను ఆర్జేడీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పాఠశాల విద్య ఆర్‌జేడీ కాగిత శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఈ సీనియారిటి జాబితాను పరిశీలించుకోవాలని వారు సూచించారు.

నూతన నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాకు చెందిన పలువురు నాయకులను పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల్లో వివిధ హోదాల్లో నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పీలేరుకు చెందిన కె.మహితను స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా, రాజంపేటకు చెందిన పి.రెహ్మాన్‌ఖాన్‌ను రాష్ట్ర బూత్ కమిటీల విభాగం ప్రధాన కార్యదర్శిగా, ఒంటిమిట్ట తేజను రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా, మదనపల్లెకు చెందిన డి.శేఖర్‌రెడ్డిని రాష్ట్ర మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా..

అన్నమయ్య జిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన హస్తవరం ఆనంద కుమార్‌ను రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

31న సౌమ్యనాథాలయంలో యోగాంధ్ర



శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నందలూరు : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంలో ఈ నెల 31న ఉదయం 8 గంటలకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా టూరిజం అధికారి నాగభూషణం పేర్కొన్నారు. నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయాన్ని ఆయన శనివారం పరిశీలించి, దేవదాయ శాఖ అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ జూన్ 21న జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా జిల్లాలోని నాలుగు ప్రధాన పర్యాటక కేంద్రాల వద్ద యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారన్నారు. ఈ మేరకు శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణంరాజు, ఈఓపీఆర్డీ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు సేవలు దూరం!

- రేషనలైజేషన్ పేరుతో కోతలు
- రైతు సేవా కేంద్రాలు కుదింపు
- మూతపడుతున్న ఆర్ఎస్‌కేలు
- సిబ్బంది సర్దుబాటు
- ఇక రిక్రూట్‌మెంట్ లేనట్లే



సంబేపల్లె మండల పరిధిలోని రైతు సేవా కేంద్రం

రాయచోటి : దేశానికే రోల్ మోడల్‌గా గుర్తింపు పొందిన రైతు భరోసా కేంద్రాలు నేడు కనుమరుగవుతున్నాయి. ఉన్న ఊరిలోనే రైతులకు అన్ని రకాల సేవలు అందించాలనే లక్ష్యంతో.. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీటిని ఏర్పాటు చేశారు. వీటి ద్వారా పంట సాగుకు అవసరమైన అన్ని రకాల సేవలు అందేవి. దిగుబడికి గిట్టుబాటు ధర కూడా కల్పించి అండగా నిలిచేవి. దీంతో రైతులు నిశ్చింతగా వ్యవసాయం చేసుకునే వారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్చారు. వీటి నుంచి ఎలాంటి సేవలు అందించక పోవడంతో నిస్సహాయ కేంద్రాలుగా మారాయి. రేషనలైజేషన్ పేరుతో వందలాది రైతు సేవా కేంద్రాలను కుదించేస్తోంది. ఉన్న సిబ్బందిని కూడా సర్దుబాటు చేస్తున్నారు. ఇక మీదట ఖాళీ పోస్టుల భర్తీ కాక పోగా.. ఉన్న పోస్టులను సర్దుబాటు చేయడంతో కర్షకులకు కష్టాలు రెట్టింపు కానున్నాయి.

ఉమ్మడి జిల్లాలో..

ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాలో 629 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. ఇందులో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 395 ఆర్బీకేలు ఉన్నాయి. వీటిలో 395 మంది విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లతోపాటు విలేజ్ సెరికల్చర్ సిబ్బంది ఉండేవారు. ఇందులో కొందరు పదోన్నతులపై వెళ్లగా, మరి కొంత మంది ఉద్యోగాలను వదిలి వెళ్లిపోయారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఖాళీ పోస్టులను భర్తీ చేయలేదు. జిల్లాలో ప్రస్తుతం 156 మంది విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, 127 మంది హార్టికల్చర్ అసిస్టెంట్లు, 24 మంది విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు. మిగిలిన 88 పోస్టులు భర్తీ చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. ఈ పోస్టులన్నీ రద్దయినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

మూతపడినట్లే..

అన్నమయ్య జిల్లాలో 395 ఆర్బీకేలు (ప్రస్తుతం ఆర్ఎస్‌కేలు) ఉన్నాయి. రేషనలైజేషన్ పేరుతో 127 కేంద్రాలు మూతపడనున్నాయి. వీటికి కొన్ని భవనాలు ఉండగా, మరి కొన్ని అసంపూర్తిగా ఉన్నట్లు తెలిసింది. కేంద్రాలు మూత పడనున్న గ్రామాల్లో.. సేవలు దూరం కానున్నాయి.

వెయ్యి ఎకరాలకు ఒక వీఏఏ, వీహెచ్ఏ

అన్నమయ్య జిల్లాలో వెయ్యి ఎకరాలకు ఒక వీఏఏ, వీహెచ్ఏ ఉండే విధంగా రేషనలైజేషన్ జరుగుతోంది. దీనిపై వ్యవసాయ, ఉద్యాన శాఖలు కసరత్తు దాదాపు పూర్తి చేశాయి. మిగిలిన భూములకు వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఎంపీఈవోలను కేటాయిస్తారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌తో మాట్లాడగా.. ఆర్ఎస్‌కేలలో రేషనలైజేషన్ పూర్తయిందని, జిల్లాలో 268 ఆర్బీకేలను గుర్తించామని తెలిపారు. అయితే రైతుల సేవలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఆర్ఎస్‌కేలలో పోస్టులు తగ్గినా ఎంపీఈవోలతో ద్వారా అందిస్తామని పేర్కొన్నారు.

ఎలాంటి సేవలు అందడం లేదు



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి సేవలు అందడం లేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. పథకాలను మాత్రం యథాతథంగా కొనసాగించాలి. అప్పుడే రైతులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారికి అనుకూలంగా పథకాలను మార్చడం, సేవలను నిర్వీర్యం చేయడం సబబు కాదు. రాజకీయాలకు అతీతంగా ఆర్బీకే సేవలను నిర్వహించాల్సిన అవసరం ఉంది.

– మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ, లక్కిరెడ్డిపల్లి

ప్రభుత్వం చొరవ తీసుకోవాలి



రైతు భరోసా కేంద్రాల సేవల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో రైతుల సాగుకు అవసరమైన అన్ని రకాల సేవలందించే.. రైతు భరోసా కేంద్రాల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదు. దీంతోపాటు రేషనలైజేషన్‌ను కూడా ఆపాలి. అన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల సేవాలను యథావిధిగా కొనసాగించాలి.

– బాలకష్టారెడ్డి, రైతు సంఘం, రాయచోటి ఏరియా కార్యదర్శి

ఆర్‌బీకేల ద్వారా అందే సేవలు

- రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ
- సర్టిఫైడ్ హామీతో కూడిన ఇన్‌పుట్‌ల సరఫరా
- ఈ క్రాపు బుకింగ్‌కు రైతుల డేటాబేస్ అప్‌లోడ్
- పంట సాగుదారుల హక్కు ధ్రువీకరణ పత్రం జారీ, విత్తన సేకరణ కార్యకలాపాలు
- పీఎం కిసాన్, వైఎస్సార్ ఆర్బీ, సున్నా వంటి పంట రుణాల కోసం డేటా అప్‌లోడ్
- విత్తనాలు, ఎరువులు, పురుగు నివారణ మందులు, పశువుల దాణా మొదలైనవి
- వివిధ పథకాల కింద లబ్ధిదారుల సామాజిక తనిఖీ
- డిజిటల్ లైబ్రరీ ద్వారా తెగుళ్ల, వ్యాధులపై అవగాహన కల్పించడం
- పొలంబడి, సీడ్ విలేజ్ ప్రోగ్రాం మొదలైన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌ల నిర్వహణ
- విత్తన పరీక్ష
- రైతుల సామర్థ్యం పెంపు, ఉత్తమ నిర్వహణ పద్ధతుల వ్యాప్తి, పొలంబడి మొదలైనవి.
- స్మార్ట్ టీవీ(డిజిటల్ సిగ్నేజ్) క్రాపు నిపుణులచే సాంకేతిక సెషన్‌లు ప్రత్యక్ష ప్రసారం
- స్ప్రేయర్స్ వంటి చిన్న వ్యవసాయ పరికరాలు అద్దెకు ఇవ్వడం
- బీజామృతం మొదలైన సహజ, ఉత్పత్తులపై ప్రదర్శనలు
- అన్ని ప్రభుత్వ పథకాలకు సేవా కేంద్రం
- రైతుల డేటాబేస్, నేల ప్రొఫైల్ నిర్వహణ
- జంతు ఆరోగ్యకార్డుల జారీ, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ప్రథమ చికిత్స
- ఇ– క్రాపు బుకింగ్ ద్వారా పశుగ్రాసం అవసరాన్ని లెక్కించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం

ఇక మీదట ఈ సేవలు ఆర్ఎస్‌కేలు లేని ఊర్లలో అందవు. దీంతో రైతులకు కష్టాలు ప్రారంభం కానున్నాయి.

పోలీస్ వాహనానికి ఫైన్

- నంబర్ ప్లేట్‌పై పోలీస్ అని రాయడం చట్ట విరుద్ధం
- రూ. 335 జరిమానా విధించిన సీఐ



కానిస్టేబుల్ వాహనం ఫొటో తీసి జరిమానా విధిస్తున్న ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి

రాయచోటి : చట్టానికి ఎవరూ అతీతులు కారు. చట్టప్రకారం నడుచుకోవడం అందరి బాధ్యత. అయితే కొందరు చట్టాలను ఉల్లంఘిస్తుంటారు. ఈ నేపథ్యంలో శనివారం ఓ కానిస్టేబుల్ తన బైక్ నంబర్ ప్లేట్‌పై వాహనం రిజిస్ట్రేషన్ నంబరు వేయకపోవడాన్ని గుర్తించిన సీఐ మొదటి తప్పుగా జరిమానాతో సరిపెట్టారు. ఈ అరుదైన సంఘటన అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో చోటు చేసుకుంది. అనునిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఓ కానిస్టేబుల్ ద్విచక్రవాహనం నంబరు ప్లేట్ మీద నంబర్ లేకుండా.. పోలీస్ అని బోర్డు తగిలించుకొని రయ్‌మని వెళ్తుండగా త్రిబుల్ స్టార్ ట్రాఫిక్ పోలీస్ అధికారి విశ్వనాథరెడ్డి గుర్తించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీస్ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి నంబర్ ప్లేట్‌పై రిజిస్ట్రేషన్ నంబర్ లేకపోవడం పట్ల కానిస్టేబుల్‌ను సీఐ ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్ మీద నంబర్ లేకుండా పోలీస్ అని రాయడం నేరమంటూ ఫొటో తీసి రూ.335 జరిమానా వేశారు. వెంటనే పేరు తొలగించి రిజిస్ట్రేషన్ నంబర్‌ను వేయించుకోవాలని ఆ కానిస్టేబుల్‌కు చెప్పి పంపారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న ప్రజలను ఆశ్చర్యచకితులను చేసింది. సీఐ చిత్తశుద్ధిని ప్రజలు ప్రశంసించగా.. మిగిలిన వాహనదారులకు హెచ్చరికగా ఉందన్న వ్యాఖ్యలు కూడా వినిపించాయి.



మినీ మహానాడుకు కీలక నేతల డుమ్మా

రాయచోటిలో సుగవాసి, ద్వారకానాథరెడ్డి దూరం



ద్వారకానాథరెడ్డి



సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి : రాయచోటి నియోజకవర్గంలో టీడీపీ నిర్వహించిన మినీమహానాడు కార్యక్రమానికి కీలక నేతలు డుమ్మా కొట్టడం చర్చనీయాంశమైంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గాలివీడు మండల కేంద్రంలో శనివారం మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుగవాసి పాలకొండరాయుడు తనయులు సుబ్రమణ్యం, ప్రసాద్‌బాబు, లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డితోపాటు వారి అనుచరులు దూరంగా ఉన్నారు. 40 ఏళ్లుగా టీడీపీకి సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడిన సుగవాసి కుటుంబానికి ప్రాధాన్యత కల్పించకపోవడంపై అభిమానులు మండిపడుతున్నారు. మినీ మహానాడులో దివంగత నేత సుగవాసి పాలకొండ రాయుడుకు కనీసం నివాళులు అర్పించకపోవడం ఎంత వరకు సమంజసమంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల వరకు పార్టీ గెలుపు కోసం పని చేసిన సీనియర్ నేతకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. పార్టీకి పెద్ద దిక్కుగా, సీనియర్ నేతగా, నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్రవేసుకున్న పాలకొండ రాయుడుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్ బాబు, స్థానిక నేతలు తగిన గౌరవం ఇవ్వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం నిర్వహించిన మినీ మహానాడుకు సుగవాసి వర్గానికి, పార్టీలోని పాత సీనియర్ నేతలకు పిలుపు లేకపోవడంపై పార్టీలోని ఆ వర్గాలు కినుక వహించినట్లు తెలియవచ్చింది. టీడీపీ పండుగలా జరుపుకొనే మినీ మహానాడుకు పార్టీలోని సుగవాసి పాలకొండరాయుడు తనయులు సుబ్రమణ్యం, ప్రసాద్ బాబుతోపాటు వారి వర్గం, పాత సీనియర్ నేతలు దూరం కావడంపై నియోజకవర్గంలో సర్వత్రా చర్చనీయాంశమైంది.





ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశానికి అవకాశం

కలికిరి : ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలికిరిలోని డా. వైఎస్సార్ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కలికిరి, నూజివీడు, మడకశిర, రామచంద్రాపురంలో ప్రభుత్వ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలు, మరో ఏడు ప్రైవేటు కళాశాలలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. వీటిలో ప్రవేశానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ల్యాండ్ స్కేపింగ్, నర్సరీ మేనేజ్‌మెంట్ కోర్సు నూతనంగా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. అర్హత ధ్రువీకరణ పత్రాలను డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం చిరునామాకు పంపాలని సూచించారు. వివరాలకు కళాశాల పని వేళల్లో 9963409137, 7382633691 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

సర్పంచ్ భర్త కారుపై దాడి



కారు అద్దాలు పగిలిన దృశ్యం

గుర్రంకొండ : మండలంలోని ఎల్లుట్ల గ్రామ సర్పంచ్ లలిత భర్త మురళీకృష్ణ కారుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు మురళీ కృష్ణ మండల టీడీపీ నాయకుడిగా, గుర్రంకొండ క్లస్టర్ టీడీపీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డితో కలసి కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లు పరిశీలించేందుకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తాను గుర్రంకొండకు వస్తున్నానని ఇంటి దగ్గర నుంచి కారు తీసుకురావాల్సిందిగా డ్రైవర్ రెడ్డిశేఖర్‌కు ఫోన్ చేశారు. డ్రైవర్ కారు తీసుకొని గుర్రంకొండకు వస్తుండగా మార్గమధ్యంలో తురకపల్లె కనుమ వద్ద కొందరు కారును అడ్డగించి అద్దాలు పగులగొట్టినట్లు డ్రైవర్ పేర్కొన్నాడు. కంట్లో కారంపొడి చల్లి తనపై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రఘురామ్ తెలిపారు.

రహదారి విస్తరణకు పరిహారం చెల్లించాలి

లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని మూడవ వార్డు, నాలుగో వార్డు పరిధిలో జాతీయ రహదారికి ఇళ్లు కోల్పోతున్న కుటుంబాల వారు శనివారం డిప్యూటీ తహసీల్దార్ రెడ్డన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ చాగలమర్రి నుంచి రాయచోటి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారికి సంబంధించి ఆయా ఇళ్ల వారికి నష్ట పరిహారం చెల్లించారన్నారు. తిరిగి ఇప్పుడు ముందు కోల్పోతున్న దానికంటే ఎక్కువగా మార్కింగ్ వేశారన్నారు. అందుకు తగిన పరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

చాపాడు : మండలంలోని ద్వారకానగరం గ్రామానికి చెందిన చింతకుంట దస్తగిరి (33) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దస్తగిరి గత కొన్ని రోజులుగా అప్పుల బాధతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని వివిధ మండలాల అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

గుర్రంకొండ మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా పి. కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎస్.సరస్వతి, రైతు విభాగం అధ్యక్షుడిగా ఎ.గురుశేఖర్, బీసీ విభాగం అధ్యక్షులుగా కె.గురుమూర్తి, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా ఆర్.సుందరయ్య, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా బి.నాగేంద్రనాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎస్.మునీర్ అహ్మద్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎం.సుబ్రమణ్యం, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఎం.పవన్‌కుమార్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా ఎస్.రాజగోపాల్, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా ఎంవీ రమణారెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుడిగా పి.నజీర్, చేనేత విభాగం అధ్యక్షులుగా కె.రామకృష్ణ, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా డి.నారాయణ, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడిగా కేఎస్ అస్లం, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా ఇ.ప్రభాకర్‌నాయుడు, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా ఎస్.శ్రీపతి, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా కె.నాగరాజ, ప్రచార విభాగం అధ్యక్షుడిగా సి.రమణయ్యలు నియమితులయ్యారు.

కలకడ మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా కె.దామోదర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సరళ, రైతు విభాగం అధ్యక్షుడిగా బి.వెంకట ప్రసాద్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా శేఖర్ మాధవ్, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా పి.రామాంజులు, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా ఎం.రామకృష్ణ నాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా వరుగు సద్దాం, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఎస్ఎం ముబారక్ అహ్మద్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా టీఎస్ షావత్ అలీఖాన్, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా వి.మధుసూదన్‌రెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుడిగా పి.మహమ్మద్ రఫీ, చేనేత విభాగం అధ్యక్షులుగా జి.శ్రీనివాసులు, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఆర్.వెంకట రమణ, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడిగా బి.లక్ష్మన్న, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా టి.రేఖానందరెడ్డి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా బి.వెంకటేశ్వర నాయుడు, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా బి.యల్లప్ప, ప్రచార విభాగం అధ్యక్షుడిగా జి.శ్రీనివాసులురెడ్డిలు నియమితులయ్యారు.

కలికిరి మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా వి.ఫయాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా టి.విజయారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడిగా కె.వేణుగోపాల్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా జె.వీరభద్రయ్య, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా సి.సహదేవ, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా జె.రమేష్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా వి.ఖాదర్‌బాష, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా వి.కృష్ణమూర్తి, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా సి.ఓబుల్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా టి.జయప్రకాశ్‌రెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా ఓ.ధనుంజయ, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా ఎస్.జాకీర్, చేనేత విభాగం అధ్యక్షులుగా పి.ఆనంద, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా జి.రాజగోపాల్, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా వి.జ్యోతి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా ఎస్.మస్తాన్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా వి.భాను ప్రకాశ్, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా ఎస్.రవికుమార్, ప్రచార విభాగం అధ్యక్షుడిగా వి.సునీల్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు.

కేవీ పల్లె మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా కె.నాగరాజ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.స్వప్న, రైతు విభాగం అధ్యక్షుడిగా ఎస్.జయప్రకాశ్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా కె.నాగేశ్వర, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా కె.రెడ్డెప్ప, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా డి.చంద్రానాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా జి.ఫిరోజ్‌ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా పి.విజయ్‌కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా సి. గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా వి.గణపతిరెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా సి.చంద్రారెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా వి.బాలకృష్ణ, చేనేత విభాగం అధ్యక్షులుగా బి.చౌడయ్య, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎ.రమణ, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడిగా సీకే యల్లారెడ్డి, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా ఉమాదేవి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా ఆర్.సురేష్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా ఎం.జదీశ్వర్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా బి.మహేంద్రారెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఎస్.గౌస్‌బాషలు నియమితులయ్యారు.



పీలేరు మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా బి.దినేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.రాజేశ్వరి, రైతు విభాగం అధ్యక్షుడిగా చక్రపాణిరెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా ఎన్.నాగభూషణ, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా సి.వెంకటేశ్వర, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా ఎం.మునీంద్ర, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎస్.మసూద్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఎస్‌కే మహమూద్ ముస్తాక్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా ఎ.సందీప్‌రెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా జయపాల్‌రెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షుడిగా పి.రామాంజులు, చేనేత విభాగం అధ్యక్షులుగా సుబ్రమణ్యం, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా రవీంద్రారెడ్డి, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడిగా ఎస్.మహబూబ్‌బాష, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా ఎస్.సబీన, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా సాహూర్‌బాష, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా రామచంద్ర, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఇస్మాయిల్ నియమితులయ్యారు.

వాల్మీకిపురం మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా జి.జగదీష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.స్వాతి, రైతు విభాగం అధ్యక్షుడిగా వై.మల్లేశ్వరరెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా బి.చంద్రశేఖర, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా కె.రఘు, ఎస్టీ విభాగం అధ్యక్షులుగావినోద్‌కుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఆర్ఎం అసర్ ఖలీర్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా శ్యాం, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా భవాని ప్రసాద్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా పీవీ రామకృష్ణారెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా ఆర్.శివ, చేనేత విభాగం అధ్యక్షులుగా బి.శ్రీనివాసులురెడ్డి, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా బి.మంజుల, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా ఓజీ మల్లయ్య, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా బి.రాజిబాబు, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా డి.శ్రీనివాసులు, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఎం.నరసింహారెడ్డి నియమితులయ్యారు.

రామాపురం మండలం

యువజన విభాగం అధ్యక్షుడిగా భరత్‌కుమార్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సి.రాజసులోచన, రైతు విభాగం అధ్యక్షుడిగా జి.నాగబసిరెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా డి.బసయ్య, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా వి.సురేష్, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా శంకర్ నాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా అయ్యుబ్ అలీఖాన్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఈఎస్ విజయ్‌కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా వి.ఖాదర్‌బాష, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా పి.వెంకటరెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా ఎం.జయరాం, చేనేత విభాగం అధ్యక్షులుగా బి.వెంకటేశ్, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎన్.హరినాథ్, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా ఎస్.అంజి, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా ఎం.మాధవి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా కె.వీరారెడ్డి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా జి.శివారెడ్డి, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా టి.రామ్మోహన్‌రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షులుగా ఎం.రామచంద్రారెడ్డిలు నియమితులయ్యారు.

సంబేపల్లె మండలం

యువజన విభాగం అధ్యక్షులుగా జి.హరీష్‌కుమార్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎం.భాగ్యమ్మ, రైతు విభాగం అధ్యక్షులుగా పి.అమర్‌నాథరెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా పి.నాగరాజు, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా వై.రామ్మోహన్, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా బి.శ్రీనునాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగాషేక్ మహబూబ్‌బాష, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎం.రెడ్డెయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పి.రాజశేఖర్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా కె.వాసుదేవరెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా జి.చంద్రశేఖర్‌రెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా వి.శ్రీనివాసులురెడ్డి, చేనేత విభాగం అధ్యక్షులుగా సహదేవ, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా వి.ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా పి.రవీంద్రనాయుడు, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా ఎం.నాగరత్నమ్మ, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా ఓ.చిన్న భద్రయ్య, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా కె.బాలాజీ, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా ఎస్.సుభాన్, ప్రచార విభాగం అధ్యక్షుడిగాఎం.అశోక్‌రెడ్డిలు నియమితులయ్యారు.

కురబలకోట మండలం

యువజన విభాగం అధ్యక్షులుగా జె.లోకేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎస్.రమాదేవి, రైతు విభాగం అధ్యక్షులుగా ఎస్.వెంకట సుబ్బారెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా సి.మోహన, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా కె.సుధాకర్, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా రామచంద్ర, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా నౌషద్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఆనంద్, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా అబ్దుల్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా కృష్ణారెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా జి.అశోక్‌రెడ్డి, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా జె.ప్రతాప్, చేనేత విభాగం అధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎంపీ పద్మనాభరెడ్డి, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా జి.మధుకర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా ఈశ్వర్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా అమన్, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి నియమితులయ్యారు.

పెద్దమండ్యం మండలం

యువజన విభాగం అధ్యక్షులుగా ఎస్.సాదిక్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.వెంకటలక్ష్మి, రైతు విభాగం అధ్యక్షులుగా టి.ఈశ్వర్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షులుగా సి.బాలాజీ, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా సి.మల్లయ్య, ఎస్టీ విభాగం అధ్యక్షులుగా బి.ఆంజనేయులు నాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎస్.ఫయాజ్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎస్.సాలమ్మ, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా సి.రామిరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా ఎస్.కుమార్‌రెడ్డి, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షులుగా సి.శ్రీనివాసులు, వలంటీర్స్ విభాగం అధ్యక్షులుగా బి.రామచంద్ర, చేనేత విభాగం అధ్యక్షులుగా ఎం.మల్లికార్జున, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎం.నరసింహులు, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా టి.నరసింహులు, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా జె.హరికుమారి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా ఎస్.సుధాకర్‌రెడ్డి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా జి.కిశోర్, దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా ఎ.ఈశ్వర్‌రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఎం.కుమార్‌నాయుడు నియమితులయ్యారు.

కాలువ కబ్జాను పట్టించుకోని అధికారులు



ఓజీ శ్రీనివాసులు రెడ్డి

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని కోట్ల రూపాయలు విలువ చేసే కాలువ 1.55 సెంట్లు కబ్జాకు గురైందని, అర్జీ ఇచ్చి మూడు నెలలైనా అధికారులు పట్టించుకోవడం లేదని సీనియర్ నాయకుడు ఓజీ శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మర్రిమాను వద్ద నుండి ప్రభుత్వ ఆసుపత్రి, వై.కోట రోడ్డులో విలువైన కాలువ భూమి కబ్జాకు గురైందని, ఫిబ్రవరి 3వ తేదీ ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ అధికారులకు అర్జీ ఇచ్చానన్నారు. అయితే ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదన్నారు. కోట్ల రూపాయలు విలువచేసే కాలువ భూమి కబ్జాలకు పాల్పడి దళారులు అమ్ముకుంటున్నారన్నారు. దీనిపై ఇటీవల రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవికి ఫిర్యాదు చేశామన్నారు.

మద్యం మత్తులో దాడి

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని రెడ్డివారిపల్లి పంచాయతీవద్ద ఉన్న మద్యం దుకాణం వద్ద మద్యం తాగే సమయంలో అరవింద్, రవితేజ అనే యువకుల మధ్య శనివారం మాటామాటా పెరిగింది. మద్యం మత్తులో ఉన్న రవితేజ అరవింద్‌పై బాటిల్ పగులగొట్టి దాడి చేశాడు. ఈ దాడిలో అరవింద్‌కు గొంతు వద్ద తీవ్ర గాయమైంది. దీంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

మృతుడు 20 రోజుల క్రితం కువైట్ నుంచి రాక



శేషప్పనాయుడు మృతదేహం

మదనపల్లె రూరల్ : ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి, కుటుంబాన్ని తనతోపాటు తీసుకెళ్లాలని స్వగ్రామానికి వచ్చిన వ్యక్తి, విధి వక్రించి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో దుర్మరణం పాలైన సంఘటన శుక్రవారం రాత్రి తంబళ్లపల్లె మండలంలో జరిగింది. పెద్దమండ్యం మండలం ముసలికుంట పంచాయతీ గోనెపోతులవారిపల్లెకు చెందిన సిద్ధప్పనాయుడు, రెడ్డెమ్మ దంపతుల కుమారుడు జి.శేషప్పనాయుడు(31), ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లి అక్కడ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 20 రోజుల క్రితం తన కుటుంబాన్ని అక్కడికే తీసుకెళ్లాలని స్వగ్రామానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో తన భార్య లక్ష్మీ అపర్ణ తల్లి ఈశ్వరమ్మకు అనారోగ్యం కావడంతో మదనపల్లెలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఆమెకు ఆపరేషన్ నిర్వహించగా, శేషప్పనాయుడు ఆస్పత్రికి వచ్చి ఆమెను చూసి తిరిగి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి రాత్రివేళలో బయలుదేరాడు. మార్గమధ్యంలోని తంబళ్లపల్లె మండలం రెడ్డికోట పంచాయతీ కుక్కరాజుపల్లె క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీ కొంది. ప్రమాదంలో శేషప్పనాయుడుకు తీవ్ర గాయాలై, కొన ఊపిరితో ఉండగా గమనించిన స్థానికులు బాధితుడిని మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన అత్యవసర విభాగ వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో అవుట్‌పోస్ట్ సిబ్బంది తంబళ్లపల్లె పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీ గదికి తరలించారు. శనివారం పోస్టుమార్టం పూర్తయిన అనంతరం శేషప్పనాయుడు మృతదేహాన్ని తంబళ్లపల్లె ఎస్‌ఐ లోకేష్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శేషప్పనాయుడుకు చంద్రశేఖర్‌నాయుడు(10), మల్లిక(08) ఇద్దరు పిల్లలు ఉన్నారు. జీవితంలో స్థిరపడి, కుటుంబాన్ని తనతోపాటు కువైట్‌కు తీసుకెళ్లి సంతోషంగా జీవించాలనుకున్న శేషప్పనాయుడు మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది.

ద్విచక్రవాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

మదనపల్లె రూరల్ : ద్విచక్రవాహనం ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలో జరిగింది. పట్టణంలోని ఈశ్వరమ్మకాలనీకి చెందిన నాగరాజు కుమారుడు కిషోర్ (29) ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తుండగా క్రిష్ణాపురం జ్యూస్‌ఫ్యాక్టరీ వద్ద మరో ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తాలూకా పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ..

నిమ్మనపల్లె : ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. సోమల మండలం కందూరు పంచాయతీ చెరుకువారిపల్లెకు చెందిన సతీష్‌రెడ్డి భార్య సుజాత (35) కుమారుడిని మదనపల్లె పట్టణం వివేకానందనగర్‌లో ఉంటున్న పుట్టింటిలో వదిలి వెళ్లేందుకు ద్విచక్రవాహనంలో వచ్చింది. తిరిగి ద్విచక్రవాహనంలో మదనపల్లె నుంచి స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని కొండయ్యగారిపల్లె పంచాయతీ కొమ్మిరెడ్డిగారిపల్లె క్రాస్ వద్ద ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడగా గమనించిన స్థానికులు 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

కరెంటు షాక్‌తో..

మదనపల్లె రూరల్ : కరెంటు షాక్‌కు గురై మహిళ గాయపడిన సంఘటన శనివారం పుంగనూరు మండలంలో జరిగింది. కృష్ణాపురం గ్రామానికి చెందిన శివకుమార్ భార్య తులసీ (35) ఇంటి ముందు ఉన్న కమ్మీపై బట్టలు ఆరేస్తుండగా సమీపంలోని సర్వీసు వైరు తగిలి కరెంటు షాక్‌కు గురైంది. ప్రమాదంలో ఆమె గాయపడగా కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

మదనపల్లె : తంబళ్లపల్లెలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం రాత్రి పరసతోపు వద్ద జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని ఏటిగడ్డపల్లెకు చెందిన లక్ష్మీనారాయణ(66) దినసరి కూలితో జీవనం సాగిస్తాడు. ఇంటి నుండి భోజనం చేసి మామిడి కాయలతోపునకు కాపలా నిమిత్తం పరసతోపు వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ లోకేష్ రెడ్డి వెంటనే ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మదనపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

మృతి చెందిన అఘోరి కృష్ణానంద భారతి పరమహంసగా గుర్తింపు



కృష్ణానంద భారతి పరమహంస (ఫైల్)

చిట్వేలి : చిట్వేలి మండల పరిధిలోని గుండాలకోన గుండంలో పడి శుక్రవారం మృతి చెందిన అఘోరిని శ్రీకృష్ణానంద భారతి పరమహంస(33)గా గుర్తించినట్లు రైల్వేకోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. అఘోరికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆమె చిన్న వయస్సులోనే యూకే లండన్‌లో నివసించి ఆధ్యాత్మిక చింతనలో ఉంటూ సత్యాన్వేషణ చేశారు. తన సంపాదన అంతా దానధర్మాలు చేసి భారతదేశం వచ్చి విజయనగరం జిల్లా గుర్లమండలం, పున్నపురెడ్డిపేట శ్రీ సిద్ధయోగాశ్రమం, బ్రహ్మర్షి లక్ష్మణానంద స్వామి వద్ద సిద్ధ విద్య స్వీకరించారని ఆశ్రమ కార్యనిర్వాహక సభ్యుడు పవన్ కుమార్ తెలిపారు. అఘోరి గుండాల కోన గుండం పై భాగంలో ధ్యానం చేస్తూ కాలు జారి గుండంలో పడి మృతి చెందినట్లు తెలిసిందన్నారు. భౌతిక కాయాన్ని ఆశ్రమ సభ్యుడు పవన్ కుమార్‌కు శనివారం మధ్యాహ్నం అప్పగించినట్లు సీఐ తెలిపారు.

టైలరింగ్, బ్యూటీ థెరపీపై శిక్షణ

తంబళ్లపల్లె : స్థానిక టీఎస్.వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ హబ్ సెంటర్ ద్వారా మహిళలకు టైలరింగ్, బ్యూటీ థెరపీపై శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, కో ఆర్డినేటర్ చౌడయ్య తెలిపారు. మూడు నెలల పాటు ఈ శిక్షణ ఇస్తారని, 15 సంవత్సరాలకు పైబడి 45 ఏళ్ల వయస్సు లోపు ఉన్న మహిళలు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 29వ తేదీ లోపు ఐటీఐ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9618655759లో సంప్రదించాలన్నారు.

కూటమి ప్రభుత్వంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

రాజంపేట టౌన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజంపేట మండలం బాలరాజుపల్లె ఏటిలో ఇసుక దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నంద్యాల జిల్లా ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ధ్వజమెత్తారు. రాజంపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాలరాజుపల్లె ఏటిలో నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు. ఇక్కడి ఇసుకను కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్నా అధికారులు చూస్తూ మిన్నకున్నారని విమర్శించారు. అలాగే మట్టిని కూడా వదలకుండా దోచుకు వెళుతున్నారని ఆరోపించారు. ఇసుక, మట్టి దోపిడీపై త్వరలో బీజేపీ బృందం ఢిల్లీ వెళ్లి పర్యావరణశాఖ, గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇసుక, మట్టితో పాటు ఎర్రచందనం కూడా యథేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు తరలి పోతోందన్నారు. అక్రమ రవాణాను అధికారులు అడ్డుకోకుంటే ఆందోళనలు చేపట్టేందుకు వెనకాడబోమని తెలిపారు. బీజేపీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, వీవీ రమణ, హిమగిరి యాదవ్ పాల్గొన్నారు.

అప్పు చెల్లించమంటే.. కిడ్నాప్ చేశారు

మదనపల్లె రూరల్ : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బంధువులకు అప్పు ఇచ్చి తిరిగి చెల్లించమన్నందుకు కిడ్నాప్ చేసిన సంఘటన మదనపల్లె మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు కాస్త బంధువులే నిందితులై కిడ్నాప్ కేసుగా మారిన వైనం వివరాలు... మండలంలోని పోతబోలు పంచాయతీ నల్లమాండ్లపల్లెకు చెందిన వేణుగోపాల్ (60), భారతి దంపతులు. ఉపాధి నిమిత్తం భారతి కువైట్‌కు వెళ్లి అక్కడే ఉంటోంది. ఈ క్రమంలో బంధువైన మదనపల్లెకు చెందిన సత్యంకు ఆమె ఆర్థిక అవసరాల నిమిత్తం కొంత అప్పుగా ఇచ్చింది. అప్పు తిరిగి చెల్లించకపోవడంతో గత కొన్ని రోజులుగా సత్యాన్ని తిరిగి అప్పు చెల్లించమని ఒత్తిడి చేసింది. దీంతో సత్యం తనకు పరిచయస్తులైన భాస్కర్ మరికొందరితో కలిసి ఈనెల 5వ తేదీన భారతి భర్త వేణుగోపాల్‌ను కిడ్నాప్ చేసి కారులో బెంగళూరుకు తరలించారు. అయితే తండ్రి కన్పించకపోవడంతో ఈనెల 7వతేదీన కుమారుడు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగా మూడు రోజుల క్రితం అదృశ్యమైన వేణుగోపాల్‌ను కిడ్నాపర్లు కేవీ పల్లి మండలం పింఛా ప్రాజెక్టు వద్ద వదిలి వెళ్లిపోయారు. అదృశ్యమైన వేణుగోపాల్ ఇంటికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే పోలీసులు వేణుగోపాల్‌ను విచారించగా సత్యం, భాస్కర్‌లు మరి కొందరు కలిసి తనను కిడ్నాప్ చేయడమే కాకుండా తీసుకున్న అప్పు చెల్లించకుండా డబ్బు డిమాండ్ చేశారన్నారు. డబ్బు ఇవ్వకపోతే చంపేస్తామంటూ బెదిరించినట్లు తెలిపాడు. దీంతో బాధితుడు తెలిపిన వివరాలతో వ్యక్తి అదృశ్యం కేసును కిడ్నాప్ కేసుగా మార్పు చేసి విచారణ చేస్తున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అప్పు చెల్లించలేదని మరదలిపై దాడి

మదనపల్లె రూరల్ : అప్పు చెల్లించలేదని ఆవేశానికి గురైన ఓ వదిన మరదలిపై దాడి చేసిన సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. కొండామారిపల్లె పంచాయతీ వెంకప్పకోటకు చెందిన ప్రసన్నకుమారి తట్టివారిపల్లె సచివాలయంలో ఆశా వర్కర్‌గా పని చేస్తోంది. ఆమె మరదలు అయిన ఆయేషా పట్టణంలోని బాలాజీనగర్‌లో ఉంటుంది. కొంత కాలం కిందట కుటుంబ అవసరాల కోసం ఆయేషా ప్రసన్నకుమారి వద్ద రూ.3 లక్షలు అప్పుగా తీసుకుంది. ప్రతి నెల అధిక వడ్డీ చెల్లిస్తోంది. కొద్ది రోజుల క్రితం అప్పు మెత్తం అసలు, వడ్డీతో కలిపి చెల్లించినా ఇంకా బాకీ తీర్చాలంటూ ప్రసన్నకుమారి వేధిస్తోంది. ఈ వేధింపులు భరించలేక ఆయేషా కొద్ది రోజుల క్రితం కోర్టులో ఐపీ దాఖలు చేసింది. అయినా ప్రసన్నకుమారి తరచూ అయేషాను వేధిస్తూ ఇబ్బంది పెడుతోంది. ఈ క్రమంలో ప్రసన్నకుమారి బాలాజీనగర్‌కు చేరుకుని ఆయేషాతో గొడవపడింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో దాడి చేసి కొట్టింది. దీంతో ఆయేషా తాలూకా పోలీసులను ఆశ్రయించింది.